# Useful Phrases & Words with Example Sentences Lesson-3

1) He does not obey his parents.
అతడు తన అమ్మానాన్నల మాట వినడు.

2) He owes five thousand rupees to me.
అతడు నాకు అయిదువేల రూపాయలు బాకీ.

3) I acted according to my father’s advice.
నేను మా నాన్న సలహా ప్రకారమే వ్యవహరించాను.

4) Who else was at the party?
ఆ పార్టీలో ఇంకెవరు ఉన్నారు?

5) Lalitha speaks very quietly.
లలిత చాలా ప్రశాంతంగా మాట్లాడుతుంది.

6) I took off my shoes.
నేను నా బూట్లు తీసేసాను.

7) I am putting on my shoes.
నేను బూట్లు వేసుకుంటున్నాను.

8) His heart began to beat fast.
అతడి గుండె వేగంగా కొట్టుకోవడం ప్రారంభించింది.

9) At the moment, I have nothing to talk of.
ఈ క్షణాన నాకు మాట్లాడడానికి ఏమీ లేదు.

10) Someone left the tap running.
ఎవరో పంపు కట్టకుండా వదిలేసారు.

11) She bade him goodbye and left.
ఆమె అతడికి గుడ్ బై చెప్పి వెళ్లిపోయింది.

12) You need not tell me this.
ఇది మీరు నాకు చెప్పాల్సిన అవసరం లేదు.

13) I could not resist laughing when he told a Joke.
ఆతను జోక్ చెప్పినప్పుడు నేను నవ్వకుండా ఉండలేక పోయాను.

14) I have never deliberately hurt anyone.
నేను కావాలని ఎవరినీ ఎప్పుడూ బాధ పెట్టలేదు.

15) I was angry that he did not apologize.
అతడు క్షమాపణ చెప్పనందుకు నేను కోప్పడ్డాను.

16) There is a lot of home work to be done.
చేయాల్సిన హోం వర్క్ బోలెడుంది.